
# కావ్! కావ్!

'వసుధ




"అబ్బ! నల్లగా 'కాకి'లా వున్నాడే!" ఆకాశంలో ఆనందంగా ఎగురుతున్న నేను ఆ మాటలు విని, చటుక్కున ఆగిపోయి, నా శరీరంవైపు ఒకసారి చూసుకుని, మెల్లగా నిట్టూర్చి, చెట్టుమీద వాలాను.

"నల్లగా కాకిలా వున్నాడే. ఎలా ఒప్పుకోను పెళ్ళికి? బాగా ఏడిపించి పంపించాసులే!" కిలకిలా నవ్వుతూ చెప్తోంది ఫ్రెండ్స్‌లో ఒక అమ్మాయి. నాకు ఒళ్ళు మండిపోయింది, నల్లగా పుట్టించిన దేవుడి మీద, నన్ను అవహేళనచేస్తున్న ఆ అమ్మాయి మీద. 'నల్లగా పుట్టడం నేను చేసిన తప్పు కాదే? అయినా రంగుమాసి. బాహ్య అందాలకు ప్రాముఖ్యం యిచ్చే ఈ మనుషులకు ఎదుటివాళ్ళని బాధిస్తున్నామని అన్పించదా? ఇదేనా వాళ్ళ నాగరికత? యిదేనా వాళ్ళ మానవత్వం? అయినా నల్లని వస్తువులు సృష్టిలో ఎన్నో వుండగా నన్నే ఎందుకు అసహ్యంగా అపహాస్యాలకు వుపయోగించుకుంటున్నారు?' అనుకుంటూ తలతిప్పి, కిందకు చూశాను. ఆ అమ్మాయి యింకా ఏదో నవ్వుతూ, తుళ్ళుతూ వాగుతూనే వుంది. ఆ అమ్మాయి తెల్లగా వుంది. అయితే ఏం? 'కళ' అన్నది లేదు మొహాన. 'రీవి' అసలే లేదు. 'ఈ అమ్మాయి కూడా నన్ను వెక్కిరించేదే? తిక్క కుదురుస్తానుండు!' - కసిగా అనుకొని, సరిగ్గా ఆ అమ్మాయి తలమీదకు ఎగిరి, రెట్టవేసి రివ్వున ఎగిరిపోయాను, 'కావు, కావు'న అని నవ్వుకుంటూ. 'ఇప్పుడు ఆ అమ్మాయి మొహం కూడా అవమానంతో నల్లగా మాడి వుంటుంది'...తృప్తిగా ముందుకు సాగిపోయాను.

* * *

"అబ్బబ్బ! ఎమిటర్రా, ఆ కాకిగోల?" కొద్దిసేపు కూడా నోర్మూసుకుని వుండలేరూ? మరీ 'కాకిగోల' అయిపోయింది యింట్లో." గట్టిగా, కరినంగా విసుక్కుంటునట్లు విన్పించిన కంఠానికి ఉలిక్కిపడి ఆగిపోయి, పిట్టగోడ మీద నిలబడి లోపలికి తొంగిచూశాను. అయిదారుగురు పిల్లలు ఏదో ఆట ఆడుతున్నారు. వాళ్ళ కేకలూ, అరుపులూ కలగాపులగంగా వున్నాయి, 'కాకిగోల' లాగా!

"కాకిగోలట, కాకిగోల! హుఁ, మేం చేసే హడావుడి అంటూ మేం సఖ్యంగా బ్రతుకుతున్నామని తెలియజేయడానికే అని గ్రహించరేం ఈ మనుషులు? మొన్న నా ఫ్రెండ్ 'రాజాకాకి' కాలు విరిగి గోలపెడ్తుంటే, నేను చూసి గట్టిగా అరవబట్టి గదూ, మిగిలిన సభ్యులంతా వచ్చి, 'రాజాకాకి'ని చెట్టుమీద చేర్చి, దానికి రెండు రోజులు అన్నం తెచ్చి పెట్టి ఎంతసేవచేశాం? మాలో మాకు చిన్న దెబ్బతగిల్తే, మాకు హృదయాలు బాధగా మూల్గుతుంటే వీళ్ళకు 'గోల'గా అన్పిస్తుందేమో! ఏం మనుషులు వీళ్ళు? మొన్నటికి మొన్న ఆ కుంటోడు. చలితో రోడ్డుమీద పడి ఛస్తుంటే, కనీసం ఒక దుప్పటి కప్పలేకపోయారు. కనీసం యింత నీడ యివ్వలేకపోయారు ఎవరూ! అందరూ చూస్తూ సాగిపోయేవాడేకానీ, 'అయ్యోపాపం' అనుకున్నవాళ్లే లేరు. సాటి మనిషి చావు బ్రతుకుల గురించి ఆలోచించడంకూడా చేతకాని ఈ మనుషులు, మా 'సఖ్యత' నేర్చుకోవాల్సిందిపోయి, మమ్మల్ని 'కాకిగోల' అంటూ ఈసడిస్తున్నారు. తలతిప్పి, ఒక కన్నుతో లోపలికి తొంగి చూసాను మరోసారి. పిల్లలు ఆట ఆపేసారు. ఏదో తిండి చేతిలో పెట్టుకొని, 'కరకర' నముల్తున్నారు. అయిదు నిముషాలు చూసి చటుక్కున లేచి, వరండాలో నిల్చుని బాబు చేతిలో 'తాయిలం'నోట కరుచుకుని, రివ్వున పైకి లేచిపోయాను.

* * *

"కాకి పిల్ల కాకికి ముద్దు!" పక్కామెతో మాటలు దొర్లిస్తున్న ఓ యిల్లాలు అంటోంది. ఎన్నాళ్ళకు నా మాతృత్వపు విలువను, నా గొప్పదనాన్ని గురించి మాట్లాడే మనిషిని చూశాను? వాళ్ళకు కొద్దిగ దూరంలో వేపచెట్టు మీద ఆ మాటలు అంటున్న ఆమె చేతిలో సంవత్సరం నిండిన పసిపిల్లవాడు వున్నాడు. చిన్నశరీరం, పెద్దతల, ఒక్క వెంట్రుక కూడా లేకుండా బోడితలతో అసహ్యంగా, వికారంగా వున్నాడు. ఆమె

**దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!**



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యంచేయబడును.

వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి.

**డా॥ దేవర, ఫోన్ 551,**
మార్వాడి గుడి వద్ద, తెనాలి.
బ్రాంచి: 5 డి, శివాజీస్ట్రీట్, మద్రాసు-17.

*70 సం॥గా దేశ ఖ్యాతిగాంచిన*

**నారసింహలేహ్యము**

పాలామిశ్రి, సపేదామిశ్రి, రజితము, కుంకుమపువ్వు, మొ. అనేక వస్తు సముదాయము అన్ని విధములైన బలహీనతలను పోగొట్టి పుష్టి, పటుత్వము, మిక్కిలి బలము కలిగించుటలో అత్యుత్తమమైనది. 1 డబ్బా ఖరీదు రూ. 6-75 పోస్టేజి అదనము.

**పి. శి. ఏ. అండ్ కో.,**
పెరిదేపి, ప్రకాశం జిల్లా.
పెద్ద క్యాటలాగు, వైద్య సలహా ఉచితము.
ఏజన్సీలు యివ్వబడును.

**స్వచ్ఛము,రుచికరమైన**
**బుల్ బుల్**
**బ్రాండ్**
**ఇంగువ**
**అత్యుత్తమమైనది**




అన్నిదుకాణములలో దొరకును

# కావ్ ! కావ్ !

ఆ బాబునే పదిలంగా హృదయానికి హత్తుకుని నిల్చుంది. "ఆఁ! అయినా మీ వాళ్ళు ఎలా చేశారండీ మీ పెళ్ళి ? ఆయన నలుపే వచ్చింది వీడికి. యిలాంటి జబ్బులు కూడా వారసత్వాల వల్లనే వస్తాయని అంటున్నారు డాక్టర్లు. 'కాకి ముక్కుకు దొండపండు' లా అందంగా వున్న మీకూ, ఆయనకూ, ఎలా పెళ్ళి జరిగిందా అని ఆశ్చర్యంగా వుంటుందంటే నమ్మండి." పక్కింటావిడ తన సానుభూతినంతా మాటల్లో ప్రదర్శించాలని తాపత్రయ పడిపోతోంది. ఆవిడ మాటలు వింటుంటే నాకు 'ముక్కుతో ఒక్కపోటు పొడుద్దామా ?' అన్పించింది. బాబుతల్లి "పెళ్ళిళ్ళు ఏనాడో నిర్ణయించబడి వుంటాయండీ! కావల్సింది బాహ్య సౌందర్యం కాదు, మనసూ, గుణం. నా భర్త రంగు తక్కువైనా, ప్రేమ ఆప్యాయతలతో నన్ను జయించారు. ఆయన రూపం గురించి నేను ఎపుడూ ఆలోచించలేదు, బాధపడలేదు. బాబు యిలా పుట్టడం నా దురదృష్టం. పిల్లలు ఎలావున్నా పారేయలేం కదా ? నా బిడ్డ నాకు ముద్దే! నాకు పనుంది వెళ్తానండీ!" అంటూ గబగబా లోపలికి వెళ్ళిపోయింది, బాబును మరింతగా గుండెలకు హత్తుకుంటూ. తమ వయసు తగ్గించుకోవడానికి పిల్లలను యింట్లో వదిలేసి, ఒంటరిగా షికార్లు గొట్టే పడతులు, పిల్లలకు పాలిస్తే తమ సౌందర్యం పాడయిపోతుందని పిల్లలను ఆయాలకు, పాలడబ్బాలకు అప్పగించి, బయట తిరిగే వనితలూ, పెళ్ళి కాకుండా పిల్లల్నికని, ధైర్యంగా సంఘాన్ని ఎదుర్కొనే గుండెలు లేక, పురుట్లోనే పిల్లల గొంతు పిసికిపారేసే తల్లులు వున్న ఈ కాలంలో, అనాకారంగావున్నా, అసహ్యంగా వున్నా 'తనబిడ్డ తనకుముద్దే' అనగలిగినధైర్యం వున్న ఈ యిల్లాలునుచూడ్డం నాఅదృష్టం అనుకున్నాను. మెల్లగా తల తిప్పి యింట్లోకి చూశాను. బాబును వుయ్యాల్లో పడుకోబెట్టి, చల్లగా జోలపాడి నిద్రపుచ్చుతోంది తల్లి. ఆ చల్లని తల్లికి నా 'జేజేలు' చెప్తూ, 'కావు, కావు, కావ్, కావ్' అంటూ గగనంలోకి సాగిపోయాను.

ఎండ తీవ్రత తగ్గిపోయింది. అలాగే సాగిపోతూ, సాగిపోతూ ఊరిబయట శ్మశానంలోకి వచ్చేశాను. నాకు ఈ ప్రదేశమంటే చాలా యిష్టం. నిశ్శబ్దంగా విషాద గీతాలు ఆలపించే ఈ 'భూమి' శివిగా నిల్చుని, 'ప్రపంచ విశ్రాంతిశాల'ను చేరుకుని, తమను చేరవచ్చే మిత్రులను నిశ్శబ్దంగా ఆహ్వానించే 'సమాధు'లు, నాకు ఎంతో అందంగా కన్పిస్తాయి. ఈ భూమిలో కక్షలూ, కావేషాలూ లేవు. ఆ లోకంలో హేళనలూ, వెక్కిరింతలూ లేవు.

చల్లగా, మెల్లగా విన్పించే ఈ పాటలు అమ్మ జోలపాటలా విన్పిస్తుంటే, అలాగే ఈ మోడువారిన చెట్టుమీద నిలిచి, నేనూ ఏదైనా సందేశం యివ్వాలనిపిస్తుంది. 'తోటి ప్రాణులను అవహేళన అనే బాణాలతో బాధ పెట్టవద్దని, బాహ్యసౌందర్యం గమనించడం మాని, మనసు లోతులను స్పృశించమనీ,

యింకా యింకా ఎన్నో? కానీ నేనేం చెప్పినా, 'కాకిగోల' అవుతుంది" ఆలోచనలో కొట్టుకు పోతున్న నేను, 'కా! కా! కా!' అని విన్పించడంతో తలతిప్పి, కిందకు చూశాను. శ్మశానాన్ని చేరిన పెద్దమనిషి తాలూకు పిండాలు తినడానికి ఆహ్వానిస్తున్నారు యిద్దరు మనుషులు. నా మిత్రులంతా గోలగా అరుచుకుంటూ. దూరంగా ఎగిరిపోతున్నాయి. ఏం పాపాలు చేశాడో? ఎందరి సంసారాలు కూల్చాడో? ఎన్ని ప్రాణాలు తీసాడో? అందుకే ఆ 'పాపపు పిండం' ముట్టుకోకుండా పోతున్నారు నా మిత్రులు. ఈ మనుషుల్లా 'పాపపు తిండి'కి ఆశించని, నా జాతి నిజాయితీ మీద నాకు గర్వం కలిగింది. ఆనందంగా 'కా, కా, కా' అని అరిచాను గట్టిగా. నా మిత్రులంతా దూరంగా వెళ్ళిపోయారు. నేనొక్కదాన్నే మిగిలిపోయాను. ఈ చెట్టుమీదనుంచి చూస్తూ. వాళ్ళింకా ఆశగా, నా వైపే చూస్తూ అరుస్తున్నారు. నాకు వాళ్లని కాసేపు ఏడ్పించా లనిపించింది. లేస్తున్నట్లే లేచి, ఆ చెట్టుమీద, ఈ చెట్టుమీద వాలుతూ పావుగంట వాళ్లను అరిపించాను. వాళ్ల నిస్సహాయతకు నవ్వు కూడా వస్తోంది. చివరకు విసుగుపుట్టినట్లుంది వాళ్లకు. "హుష్ కాకీ!" అని గట్టిగా అర్చారు. అందితే జుట్టూ, అందకపోతే కాళ్ళూ పట్టుకొనే ఈ మనుషులంటే నాకూ అసహ్యమే! 'నేనూ యిక ఎక్కువసేపు వీళ్ళ ఎదురుగా నిలవలేను' అనుకొని, రెక్కలు టపటపా విదిలించి, రివ్వు రివ్వున గూటివైపు సాగిపోయాను'—కావ్! కావ్' మంటూ